

## కాషాయమయమైన కొండగట్టు

4

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న ఆలయంలో చిన్నహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వేలాదిగా తరలి వచ్చారు. దీక్షాపరులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. దీక్ష పరులు ఆలయానికి చేరుకుని స్వామి వారి సన్నిధిలో మాల విరమణ చేశారు. సుమారు 50 వేల మంది దీక్షాపరులు అంజన్నను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు.


TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 14

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | బుధవారం 24 ఏప్రిల్ 2024 | పేజీలు 6





## పర్మిషన్ ఏదీ..?

**సీబీఎస్ఈ అనుమతులు ఉన్న పాఠశాలలు**

జ్యోతిష్మతి, వివేకానంద రెసిడెన్షియల్, అల్ఫోర్స్, సెంయింట్ జార్జ్, మానేరు, పారమిత, అకడమిక్ హైట్స్.

**ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాలల నిర్వహణ**

**సెంట్రల్ సిలబస్ అంటూ మోసం చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు**

**గుడ్డిగా నమ్మి మోసపోతున్న తల్లిదండ్రులు**

**కరీం'నగరం'లో అలాంటి పాఠశాలలు పదికి పైగానే..**

**'మామూళ్ల' మత్తులో అధికారులు**

**ఆ పాఠశాలల వైపు కన్నెత్తి చూడని వైనం**

**అడ్మిషన్ ఒక పాఠశాల పేరు మీద.. పరీక్ష మరో పాఠశాలలో..**

2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

పాఠశాలలకు సెలవులు వచ్చాయి. మొన్నటి వరకు ఎగ్జామ్స్ పూర్తి కాకుండానే చాలా వరకు పాఠశాలలు అడ్మిషన్ల దుకాణం తెరిచాయి. మరోసారి తల్లిదండ్రులను మోసం చేసేందుకు పీఆర్వోలను పెట్టి మరి దందాకు తెరలేపాయి. అయితే.. చాలా వరకు పాఠశాలలు సెంట్రల్ సేలబస్ అంటూ సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండానే రంగంలోకి దిగాయి. ప్రస్తుతం నగరంలో ఏ పాఠశాల బోర్డు చూసినా సీబీఎస్ఈ అంటూ దర్శనమిస్తున్నాయి. కరీంనగర్‌లో సీబీఎస్ఈ, టాలెంట్, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఒలింపియాడ్, వరల్డ్ లెవెల్, నేషనల్ అనే తోక పేర్లు తగిలించుకొని పాఠశాలలు కనిపిస్తున్నాయి. వీటిలో కొన్నింటికి ప్రభుత్వ అనుమతులు ఉండగా, మరికొన్ని బ్రాంచిల పేరుతో కొనసాగుతున్నాయి. ఇంకొన్నింటికి అసలు అనుమతులు లేవన్నది వాస్తవం. ఎట్టకేలకు పరీక్షలు ముగియడం.. లేదంటే కొత్తగా పిల్లల్ని స్కూళ్లలో చేర్పించేందుకు తల్లిదండ్రులు రెడీ అయిపోయారు. ఏ స్కూల్‌లో జాయిన్ చేపించాలా అని తిరుగుతున్నారు. అడ్మిషన్లు, ఇంటర్వ్యూలు, రిటన్ టెస్ట్‌లు, డొనేషన్లు అంటూ ఆయా పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులను తమ చుట్టూ తిప్పుకుంటున్నాయి. అయితే.. నగరంలోని చాలా పాఠశాలలకు అనుమతులు లేవని.. వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.




సీబీఎస్ఈ సిలబస్ అంటూ శ్రీ చైతన్య స్కూల్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ..




పర్మిషన్ లేకున్నా సీబీఎస్ఈ హైస్కూల్ అని మానేరు హగ్స్ అండ్ హర్ట్స్ ఫ్లెక్సీ



## బుల్డోజర్ గ్యాంగ్ అరెస్ట్

### నకిలీ ధ్రువపత్రాలతో ఇల్లు కూల్చివేత

### ఐదుగురిపై కేసు.. రిమాండ్‌కు తరలింపు

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ క్రైం)

నఖీలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, అక్రమంగా ఇంట్లోకి చొరబడి పలు ఇల్లు కూల్చడంతోపాటు ప్రజలను భయభ్రాంతులను గురిచేసిన కేసులో ఐదుగురిపై కేసు నమోదు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ ఆదర్శనగర్‌కు చెందిన మొహమ్మద్ లతీఫ్ 2017 జులైలో రేకుర్తిలోని సర్వే నెంబర్ 194, 61వ ప్లాట్‌లోని 248 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, సిద్దిపేట జిల్లా ప్రశాంత్ నగర్‌కు చెందిన సయ్యద్ జైనాబీ నుండి కొనుగోలు చేశారు. ఈ స్థలంలో ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ నుంచి అనుమతి ఉంది. ఇంటిని సైతం నిర్మించుకున్నారు. ఇదిలా ఉండగా మే 13, 2023న అకస్మాత్తుగా ఐదుగురు వ్యక్తులు విద్యానగర్‌కు చెందిన బారాజు రత్నాకర్ రెడ్డి, సాయినగర్‌కు చెందిన చందా శంకర్ రావు, రేకుర్తికి చెందిన బకిట్ సాయి, జ్యోతినగర్‌కు చెందిన పిట్టల మధు, ముఖరంపురకు చెందిన షాహిద్‌ఖాన్‌తోపాటు మరికొంత మంది దౌర్జన్యంగా ఇంట్లో చొరబడ్డారు. ఇంట్లోని వారిని బలవంతంగా బయటకు నెట్టేసి జేసీబీతో ఆ ఇంటిని కూల్చివేశారు. మరికొంతమంది పేదవారి ఇండ్లు సైతం కూల్చివేసినట్లు బాధితుడు లతీఫ్ ఫిర్యాదు చేశాడు. ఈ భూమిపై ఎవరికి ఎలాంటి హక్కు లేదని, నకిలీ ధ్రువీకరణ పత్రాలను చూపించారు. సయీద్ ఖాన్ వారసులతో డెవలప్‌మెంట్ కింద అగ్రిమెంట్ కూడా అయిందని, దానికి సంబంధించిన నకిలీ జిరాక్స్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ కాపీ సైతం చూపించారు. ఇళ్లు ఖాళీ చేయాలని, లేకుంటే చంపేస్తామని బెదిరింపులకు గురిచేసినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన కొత్తపల్లి పోలీ సులు, విచారణ అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని తేల్చారు. దాంతో పైన తెలిపిన ఐదుగురి వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసి.. వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు. వారిని కొత్తపల్లి పోలీసులు జైలుకు తరలించారు.

GENERAL STORY

# CBSE పర్మిషన్ ఏదీ..?

**ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాలల నిర్వహణ**

**సెంట్రల్ సిలబస్ అంటూ మోసం చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు**

**గుడ్డిగా నమ్మి మోసపోతున్న తల్లిదండ్రులు**

**కరీం'నగరం'లో అలాంటి పాఠశాలలు పదికి పైగానే..**


**'మామూళ్ల' మత్తులో అధికారులు**

**ఆ పాఠశాలల వైపు కన్నెత్తి చూడని వైనం**

**అడ్మిషన్ ఒక పాఠశాల పేరు మీద.. పరీక్ష మరో పాఠశాలలో..**

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

పాఠశాలలకు సెలవులు వచ్చాయి. మొన్నటి వరకు ఎగ్జామ్స్ పూర్తి కాకుండానే చాలా వరకు పాఠశాలలు అడ్మిషన్ల దుకాణం






తెరిచాయి. మరోసారి తల్లిదండ్రులను మోసం చేసేందుకు పీఆర్వోలను పెట్టి మరి దందాకు తెరలేపాయి. అయితే.. చాలా వరకు పాఠశాలలు సెంట్రల్ సేలబస్ అంటూ సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండానే రంగంలోకి దిగాయి. ప్రస్తుతం నగరంలో ఏ పాఠశాల బోర్డు చూసినా సీబీఎస్ఈ అంటూ దర్శనమిస్తున్నాయి. కరీంనగర్‌లో సీబీఎస్ఈ, టాలెంట్, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఒలింపియాడ్, వరల్డ్ లెవెల్, నేషనల్ అనే తోక పేర్లు తగిలించుకొని పాఠశాలలు కనిపిస్తున్నాయి. వీటిలో కొన్నింటికి ప్రభుత్వ అనుమతులు ఉండగా, మరికొన్ని బ్రాంచిల పేరుతో కొనసాగుతున్నాయి. ఇంకొన్నింటికి అసలు అనుమతులు లేవన్నది వాస్తవం. ఎట్టకేలకు పరీక్షలు ముగియడం.. లేదంటే కొత్తగా పిల్లల్ని స్కూళ్లలో చేర్పించేందుకు తల్లిదండ్రులు రెడీ అయిపోయారు. ఏ స్కూల్‌లో జాయిన్ చేపించాలా అని తిరుగుతున్నారు. అడ్మిషన్లు, ఇంటర్వ్యూలు, రిటన్ టెస్ట్‌లు, డొనేషన్లు అంటూ ఆయా పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులను తమ చుట్టూ తిప్పుకుంటున్నాయి. అయితే.. నగరంలోని చాలా పాఠశాలలకు అనుమతులు లేవని.. వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

**పట్టించుకోని విద్యాశాఖ**

జిల్లాలో ప్రైవేటు పాఠశాలల మేనేజ్‌మెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా విద్యాశాఖ మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కనీస నిబంధనలు పాటించకుండా పాఠశాలలు కొనసాగుతున్నాయి. మరోవైపు.. అడ్మిషన్ ఫీజుతోపాటు డొనేషన్లు కూడా కట్టించుకుంటున్నా అడిగే నాథుడు లేడు. జీవో 1 ప్రకారం పాఠశాలలు 5 శాతానికి తగ్గకుండా మాత్రమే లాభాలు ఆశించాల్సి ఉంది. వసూలు చేసిన ఫీజుల్లో 50 శాతం మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనంగా చెల్లించాల్సి ఉంది. ప్రధానంగా ఫీజుల గురించి బోర్డులపై ప్రదర్శించాల్సి ఉండగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల దానిని అమలు చేయడం లేదు. విద్యాశాఖాధికారులు నామమాత్రంగా పత్రిక ప్రకటనలు విడుదలకే పరిమితమయ్యారు. ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనను పట్టించుకోవడం లేదు.

## సీబీఎస్ఈ గుర్తింపును చూపించాల్సిందే..


ఏ పాఠశాల అయినా ప్రారంభించే ముందు ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుంది. కానీ.. ఈ నిబంధన నగరంలోని చాలా పాఠశాలలు పాటించడం లేదు. చాలా స్కూళ్ల బోర్డులు చూసినా, ప్రకటనలు చూసినా వాటిలో గవర్నమెంట్ రికగ్నైజ్డ్ అని పేర్కొంటున్నారు. సర్కారు నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకున్నా పాఠశాలల నిర్వాహకులు ఇతర స్కూళ్ల పేరిట బ్రాంచీలు నడిపిస్తున్నారు. బ్రాంచీల పేరుతో నడిచే పాఠశాలలకు ఎలాంటి పర్మిషన్ ఉండదు. ఇక.. సీబీఎస్ఈ అనుమతి ఉందన్నవారు కూడా తమ అనుమతి పత్రాలను నోటీసు బోర్డులో ఉంచాల్సిన అవసరం ఉంది. కానీ.. అలా ఏ స్కూల్‌లో కూడా కనిపించడం లేదు. కనీసం విద్యార్థుల తల్లిదండ్రులు సైతం అలా చూపించమని అడగడం లేదు. దాంతో స్కూళ్ల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా నడుస్తోంది. ప్రధానంగా నగరంలోని బిర్లా, ఐవీవై శ్రీ చైతన్య , అద్వైత , స్కూళ్లతోపాటు చాలా వాటికి సీబీఎస్ఈ పర్మిషన్లు లేవు. కానీ.. ఆ పాఠశాలల యజమానులు మాత్రం దర్జాగా ప్రవేశాలు తీసుకొని తరగుతులను నిర్వహిస్తున్నారు. సిబిఎస్ఈ అనుమతి రావాలి అంటే మొదటగా స్టేట్ రిజిస్ట్రేషన్ పొందాలి ఆ తరువాత సీబీఎస్ఈ బోర్డుకు అనుమతి పెట్టుకోవాలి వాళ్లు ఒక టి నుండి రెండు సంవస్సరాల లోపు అన్ని సరిగా ఉంటే అనుమతి ఇస్తారు. లేదా రిజెక్ట్ చేస్తారు కానీ ఇక్కడ యాజమాన్యాలు మాత్రం బోర్డ్ పెట్టి విద్యార్థుల నుండి ఫీజులు దండుకుంటున్నారు. గత సంవస్సరం కొంత మంది తల్లిదండ్రులు బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల లో విద్యార్థులను చేర్పించారు చేర్చే సమయం లో సీబీఎస్ఈ అని చెప్పి లక్షల్లో ఫీజులు వసూలు చేశారు విద్యాసంవత్సరం మొత్తం అయిపోయి పరీక్షల సమయం రాగానే మాకు అనుమతి రాలేదు మీరు వరంగల్ లోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో పరీక్షలు రాయాలి అని సావుకబురు చల్లగా చెప్పారు కొంత మండి విద్యార్థులు అక్కడ పరీక్షలు రాసి కొంత మంది విద్యార్థులు ఇతర అనుమతులు ఉన్న పాఠశాలలకు వెళ్లారు. కేవలం ఆరవ తరగతికి లక్ష ఇరువై అయిదువేల రూపాయలు తీసుకొని ఇతర ఫీజులు 40 వేల కి పైగా వసూలు చేస్తున్నారు. సీబీఎస్ఈ పాఠశాల అని ఇంత ఫీజు వసూలు చేసిన యాజమాన్యం అనుమతి లేదు అని తెలిసిన తల్లిదండ్రులకు తక్కువ చేయడం లేదని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## క్వాలిఫైడ్ టీచర్లు కరువు


కొన్ని పాఠశాలల్లో అయితే క్వాలిఫైడ్ టీచర్లు లేరనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నత తరగతుల విద్యార్థులకు కూడా డిగ్రీ, ఇంటర్ ఫెయిలైన టీచర్లతో చదువు చెప్పిస్తున్నారు. స్కూళ్లలో విద్యాబోధనకు బీఈడీ చదివిన వారు, పీజీ చేసినవారు అర్హులనే నిబంధన ఉంది. వీరి విషయంలో కొన్ని పాఠశాలలు కచ్చితంగా నిబంధనలు పాటిస్తున్నాయి. అయితే.. అడ్మిషన్ సమయంలో ఆయా వివరాలను సైతం యాజమాన్యాలు పేరెంట్స్‌కి కచ్చితంగా చెప్పాలి. కానీ.. వాటిని సైతం దాస్తున్నారు. సీబీఎస్ఈ బోధన ఎన్‌సీఈఆర్‌టీ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) పుస్తకాల ఆధారంగా జరగాలి. ఈ శిక్షణ ఆధారంగానే నీట్, జేఈఈ పరీక్షల సిలబస్ ఆధారపడి ఉంటుంది. సీబీఎస్ఈ బోధించే టీచర్లకు గ్రాడ్యుయేషన్‌తోపాటు బీఈడీ విద్యార్హతలు ఉండాలి. సీబీఎస్ఈ అఫిలియేషన్ ఉన్న స్కూల్ స్టాఫ్‌కు ఒక విద్యా సంవత్సరంలో కనీసం 35 ఫిజికల్, ఆన్‌లైన్ శిక్షణ తరగతులు అందిస్తారు.

## లక్షల్లో ఫీజులు

సీబీఎస్ఈ చట్ట ప్రకారం ప్రతీ పాఠశాలలో పేరెంట్, టీచర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అందులో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యులను చేసి నిర్ణయించాల్సిన ఫీజులను వారే పెంచేసుకున్నారు. సీబీఎస్ఈ సిలబస్ అంటూ.. కేవలం రూ.50 వేలకు పైగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇక యూనిఫాం, బుక్స్‌కు ఎక్స్‌ట్రా తీసుకుంటున్నారు. మధ్యమధ్యలో ఆ ఫెస్టివల్, ఈ ఫెస్టివల్ అంటూ అదనపు వసూళ్లు చేస్తున్నారు. ఇక తరగతి పెరుగుతున్న కొద్దీ ఆ ఫీజు లక్షకు పైగానే ఉంది. మళ్లీ బస్సు ఫీజు లు అదనం. జీవో 91 ప్రకారం ఫీజుల వసూలు జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జీవో 246 ప్రకారం ప్రైవేట్ పాఠశాల ల నిర్వహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలన్న అంశాన్ని తుంగలో తొక్కుతున్నారు. ప్రొసీడింగ్ 780 (2013) సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటి, ఒలిం పియాడ్, కాన్సెప్ట్, ఈ టెక్నో అనే తోక లేవి తగిలించరాదన్న నిబంధనలు ఉన్నా పాటించడం లేదు. జీవోఎంఎస్ సెక్షన్ 1(సి) ప్రకారం పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యజ మాన్యం సూచించే ఫలాన చోటనే కొనాలన్న ఖచ్చితమైన నిబం ధనలేమి పెట్టరాదని చట్టం చెబుతున్నా అమలు కావడం లేదు.




ఆరో తరగతి విద్యార్థికి సంబంధించి బిర్లా ఓపెన్ మైండ్స్‌కు ఆన్‌లైన్ ద్వారా చెల్లించిన ఫీజు రీసిప్ట్






# రేపాకలో ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలు



**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాకలో నిర్వహించిన ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. గౌడ సంఘ సభ్యులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లమ్మ గుడి వద్దకు ఎమ్మెల్యేను గౌడ సంఘ సభ్యులు ఆహ్వానించి ఎల్లమ్మ తల్లి తీర్థప్రసాదాలు ఇచ్చారు. శాలువాతో సన్మానించారు. కాగా రేపాక గ్రామంలో గౌడ కులస్తులు ఆదివారం పోచమ్మ బోనాలు, సోమవారం ఎల్లమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్, రేపాక గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కూర రాజయ్య గౌడ్, ఎంపీటీసీ ఖాతా సుమలత మల్లేశం, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్టుల వారీగా సర్వే లెన్సు విధులు నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**తెలంగాణ క్యాపిటల్, అంతర్గాం:** చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24 గంటలపాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. మంగళవారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి, పాలకుర్తి మండలంలోని వేంనూరు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులు, సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట అంతర్గం, పాలకుర్తి తహసిల్దార్లు, ఎంపిడీఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ముగిసిన శకటోత్సవం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనృసింహాస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శకటోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుండి తరలివచ్చారు. గుట్ట చుట్టూ ఎడ్లబండ్లను వాహనాలతో ప్రదక్షిణలు చేస్తే స్వామివారి కృప ఎల్లకాలం ఉంటుందని, ఎలాంటి ఆటంకాలు ప్రమాదాలు జరగకుండా తమతమ వాహనాలు తిరగగలవని, ఆర్థికంగా కూడా బాగుంటారనే నమ్మకం. ఆలయ పరిసరాలలో పలువురు భక్తులతోపాటు ఎడ్లబండ్లు, కార్లు, ట్రాక్టర్లు, వ్యాన్లు, ఆటోలతో పాటుగా మేకల బండ్లు గుడి చుట్టూ తిప్పారు. జాతరలో ఏర్పాటు చేసిన మిఠాయి దుకాణాల వద్ద తినుబండారాలను, ఆట వస్తువులు, గాజులు, కుంకుమ, పేలాలు, పుట్నాలు తదితర వస్తువులను కొనుగోలు చేస్తూ భక్తులు సందడిగా గడిపారు. జాతరకు వచ్చిన భక్తులకు మంచినీటి సౌకర్యం, వైద్యసౌకర్యం కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి విశ్వనాథ శర్మ తెలియజేశారు. స్వామి వారి గుడిలో నిత్య హెూమం, బలిహారం ఉదయం వేళ చేసినట్లు ఆలయ పూజారి ప్రధాన పూజారి శేషం మధుసూదనాచార్యులు



తెలిపారు. జాతర ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట సిఐ ఎం.శ్రీను ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐతోపాటు బెజ్జంకి, చిన్నకోడూర్, రాజగోపాల్‌రావుపేట, సిద్దిపేట రూరల్ ఎస్సైలు కృష్ణారెడ్డి, బాలకృష్ణ, భాస్కర్ రెడ్డి, అపూర్వ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం సిద్దిపేట డిఎస్పి మధు జాతర గ్రౌండ్‌ను పరిశీలించి పోలీసులకు తగు సూచనలు చేశారు.







## పెద్దపల్లిలో 11 నామినేషన్లు దాఖలు

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** పెద్దపల్లి (ఎస్సీ) పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండో సెట్), తాళ్లపల్లి నరేష్, రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండో సెట్), సొల్లు రంజిత్, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండో సెట్), అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బీఎస్పీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య, సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య తలా ఒక సెట్ దాఖలు చేశారని తెలిపారు. ఇప్పటివరకు ఐదు రోజులు కలుపుకొని 33 మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.





# కాషాయమయమైన కొండగట్టు

**ఆలయంలో ఘనంగా చిన్న జయంతి వేడుకలు**

**తెలంగాణ క్యాపిటల్, కొండగట్టు:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న ఆలయంలో చిన్నహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. దీక్షాపరులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. దీక్ష పరులు ఆలయానికి చేరుకుని స్వామి వారి సన్నిధిలో మాల విరమణ చేశారు. అనంతరం అంజన్నకు ముడుపు కట్టి దర్శించుకున్నారు. సోమవారం అర్ధరాత్రి నుంచి భక్తుల తాకిడి పెరుగగా సుమారు 50 వేల మంది దీక్షాపరులు అంజన్నను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. కొండగట్టు అంజన్నను ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**జయంతికి కట్టుదిట్టమైన భద్రత**

కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీసులు, సిబ్బంది భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షాపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్‌ను వారి బ్యాగులకు, జెండాకు



అంటించడం జరిగిందని తెలిపారు. ఆలయ పరిసరాల్లో భద్రతను పర్యవేక్షించారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, డీఎస్పీలు రఘు చంధర్, ఉమామహేశ్వర రావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర రావు, సీఐ రవి, ఎస్ఐలు ఉన్నారు.

# మంత్రి పొన్నం రాజకీయ సన్యాసం చేస్తారా?

**బీజేపీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి సవాల్**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** కరీంనగర్ ఎంపీగా మళ్లీ బండి సంజయ్ కుమార్ గెలిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ సన్యాసం చేస్తారా..? మంత్రి పొన్నంకు దమ్ముంటే బిజెపి చేస్తున్న సవాల్‌ను స్వీకరించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీధర్ బాబుకు తీవ్ర విభేదాలు ఉన్నాయని, అందుకే కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎవరో నేటికీ తేలని పరిస్థితి ఉందని అన్నారు. విభేదాల కారణంగానే ఇంకా కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిని డిక్లేర్ చేయలేదన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్‌లోనే రాచరిక పోకడలు ఉన్నాయని, అందుకే ఆ పార్టీ నేడు దేశంలో కనుమరుగ య్యే పరిస్థితి వచ్చిందన్నారు. అసలు ఆ పార్టీలో ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరు..? కెసిఆర్ బిఆర్ఎస్ మీద ఉన్న వ్యతిరేకత, ఆరు గ్యారంటీల ఆశ చూపెట్టి ఇక్కడ కాంగ్రె స్ అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యంగా 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసి, ఇప్పుడు పనికిమాలిన రాజకీయాలపైనే దృష్టి పెట్టి, అనవసర అంశాలు, విషయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తోందన్నారు, పొన్నం ప్రభాకర్ నిరంతరం రాజకీయాలే తప్ప మంత్రిగా ఆయన శాఖ కోసం చేస్తున్న పని ఏమీ లేదన్నారు. అనునిత్యం సంజయ్ కుమార్‌ను తలుచుకోనిదే పొన్నంకు నిద్రపట్టక మతిభ్రమి స్తోందన్నారు. బిఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అభ్యర్థి వినోద్‌పై, ఆ పార్టీ అవినీతి, అక్రమా లపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నిం చారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మినారాయణ, మాజీ మేయర్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణా, కార్పొరేటర్స్ అనూప్, కసార్ల ఆనంద్, రాపర్తి విజయ, బండా రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మైనర్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, బీజేపీ రాష్ట్ర కాన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆగని ఇథనాల్ పనులు

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని నర్సింహులపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు ఒక్కొక్కటిగా సాగుతున్నాయి. మంగళవారం ఫ్యాక్టరీ యాజమాన్యం భూసార పరీక్షలు చేయించటానికి సిబ్బందితో రాగా, గ్రామస్తులు అడ్డుతిరిగారు. తక్షణమే బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. భూసారా పరీక్షలే కదా, ఎందుకు తొందర పడుతున్నారని గ్రామస్తులను సముదాయించే ప్రయత్నం చేశారు. పనులను చేయమని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పది రోజుల క్రితం చెప్పడం జరిగిందని, తమకు తెలియకుండా పనులను మళ్లీ ఎలా మొదలు పెడుతున్నారని కొద్దిసేపు వాగ్వివాదానికి దిగారు. ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు పనులు జరపడం లేదని, భూసార పరీక్షలు మాత్రమే చేయించుకుంటున్నారని, గ్రామస్తులతో సమావేశమైన తర్వాతనే మీరు అవునంటేనే ఫ్యాక్టరీ పనులు మొదలు పెడతారని ఎస్ఐ స్పష్టమైన హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

## ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ పార్లమెంట్ నియోకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా మానసారెడ్డి నామినేషన్ వేశారు. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నాడు శ్రీ రామునికి తోడుగా ఉండి ఎలా అయితే ధర్మ యుద్ధాన్ని గెలిపించాడో.. అలాగే తనకు తోడుగా ఉండి హనుమాన్ ఈ ధర్మా యుద్ధాన్ని కూడా గెలిపిస్తాడని పేర్కొన్నారు. శ్రీ రాముని ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులతో నామినేషన్ వేసినట్లు చెప్పారు. కాగా.. నిరుద్యోగ యువత, రైతన్నలు, నిరుపేద మధ్యతరగతి కుటుంబాలు, సన్నిహితులు ఇచ్చినటు ఒక్కో రూపాయిని జమ చేసి తన నామినేషన్ రుసుముగా రూ. 25వేలు నాణేల రూపంలో చెల్లించినట్లు ఆమె చెప్పారు.

## రేపు సంజయ్ నామినేషన్

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఈ నెల 25 నామినేషన్ వేయనున్నారని పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. నామినేషన్ సందర్భంగా తలపెట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బిజెపి శ్రేణులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. నామినేషన్ కార్యక్రమానికి గుజరాత్ సీఎం హాజరవుతారని తెలిపారు.

## ధాన్యం త్వరగా కొనాలి



**తెలంగాణ క్యాపిటల్, పాలకుర్తి:** భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం నిర్దేశిత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# రాజన్నను దర్శించుకోవడం జన్మజన్మల అదృష్టం

### దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతు రావు

**తెలంగాణ క్యాపిటల్, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనం జన్మజన్మల అదృష్టమని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతు రావు అన్నారు. మంగళవారం దేవాదాయ శాఖ, పౌరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతు రావు వేములవాడ రాజనన్ను దర్శించుకున్నారు. ఆయనకు పండితులు వేదమంత్రాలు, ఆశీర్వాదాలతో పూర్ణకంభ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం స్థల పురాణాన్ని వివరించారు. కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈఓ డి.కృష్ణ ప్రసాద్ శేషవస్త్రం కప్పి లడ్డూప్రసాదంతోపాటు చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు రావు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకునే అదృష్టం లభించిందని, గతంలో ఈ ప్రాంతంలో పనిచేసే సమయంలో దర్శనం చేసుకున్నానని చెప్పారు. హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆలయంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అదేవిధంగా ధర్మపురిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం సైతం అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. వేములవాడ ఆలయంలో సైతం మహాశివరాత్రి వేడుకలను భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వహించామని అన్నారు. కోడే మొక్కల చెల్లింపులో భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులు, జరుగుతున్న ఒక తోకల నిర్మూలనకు అవసరమైన పటిష్ట చర్యలు తీసుకుంటామని, వేములవాడ ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం వేములవాడ దేవస్థానానికి సంబంధించిన గో శాలను సందర్శించిన కమిషనర్ గోవుల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోశాలలో మొత్తం 1000 పైగా కోడెలు, 98 ఆవులు ఉన్నాయని తెలిపారు. గోశాలల నుంచి ఇచ్చే జంతువులకు తప్పనిసరిగా ట్యాగ్ ఏర్పాటు చేయాలని, వాటిని ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత కలగకుండా నీడ కోసం చలువ పందిళ్లు, మంచినీరు వాటికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పశువుల అంశంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా విజిలెన్స్ విచారణ చేపట్టి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఏఈఓలు సంకపల్లి హరికిషన్, జయ కుమారి, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రతాప్ నవీన్, ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈ శేఖర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీ రాములు, తిరుపతి రావు, ఆలయ ఇన్స్ పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఎడ్ల శివ సాయి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వి.శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## కేంద్రంలోనూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలి

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

**తెలంగాణ క్యాపిటల్, రామగుండం:** రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చినట్లుగానే.. కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆకనపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వెంకట్ స్వామి మనవడు గడ్డం వంశీకృష్ణకి ఒక అవకాశం ఇవ్వండని అభ్యర్థించారు. నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే గుణం తనదని అన్నారు. పెద్దపెల్లి ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ గెలిస్తే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ప్రవీణ్



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా మాడుగుల ప్రవీణ్ నియామకం అయ్యారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌ను నియమిస్తూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. జిల్లాలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందేవిధంగా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్, పురుమల్ల శ్రీనివాస్, జిల్లా ఎమ్మెల్యేలకు, జిల్లా ప్రతినిధులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

GENERAL NEWS

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992

GENERAL NEWS





# వెలిచాల రాజేందర్ రావే మా అభ్యర్థి

**పార్టీ పెద్దల సూచన మేరకే నామినేషన్**

**నేడో, రేపో అధికారిక ప్రకటన**

**మొదటి దశ ఓటింగ్ తరువాత మోడీలో భయం**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**

తమ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావే అని.. నేడో రేపో అధికార ప్రకటన వస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఇందిరాభవన్‌లో డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్టీ పెద్దల సూచన మేరకు, పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొన్నామని చెప్పారు. మొదటి దశ ఓటింగ్ తరువాత నరేంద్ర మోడీ వెన్నులో వణుకు పుట్టిందని, పదేళ్ల బీజేపీ పాలనలో ఏం చేసిందో చెప్పుకునే పరిస్థితిలో లేరని అన్నారు. కులగణన జరిగితే ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశ జనాభాకి న్యాయకత్వం వహించాల్సిన వ్యక్తి దేశ సార్వభౌమత్వానికి విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. దీనిని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలన్నారు. కరీంనగర్ లోక్‌సభ ప్రజలు ఆలోచించాలని, 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశంలో ఏ మతస్థులకు కూడా అన్యాయం జరిగేలా వ్యవహరించలేదని అన్నారు. ఈ దేశంలో ఉన్న హిందువులకు ప్రత్యేకంగా మీరు తీసుకున్న నిర్ణయం ఏంటి..? ప్రత్యేకించి హిందువులకు రక్షణ, హిందువులకు ఇచ్చిన ఆర్థిక, రాజకీయ, సామాజిక ఈ సమాజంలో వారి భాగస్వామ్యం ఏం ఇచ్చారు అని ప్రశ్నించారు. బలహీన వర్గాలు హిందువులు కాదా అని నిలదీశారు. రాముడు అందరి వాడు అని, హనుమాన్ జయంతి సందర్భంగా తాము సైతం గుడికి పోయినమని చెప్పారు. ఇంటింటికీ రాముడి ఫోటోలు చూపెట్టి.. గోడలకు రాముడి పేర్లు రాసి, అక్షింతలు పంచుతూ రాసి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, కచ్చితంగా ఆలోచన చేస్తారని పేర్కొన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతుల చట్టాలు తెచ్చి వందలాది మంది చనిపోవడానికి కారణం మీరు కదా అని నిలదీశారు. స్థానిక ఎంపీ ఐపీఎల్ గురించి మాట్లాడుతున్నారు.. మా లీడర్ రాహుల్ గాంధీ, మీ టీం లీడర్ మోడీ.. మీ టీంకి ఒక్కడే లీడర్.. మాది ఇండియా కూటమి.. సుష్మా స్వరాజ్, మురళీ మనోహర్ జోషి, అరుణ్ జైట్లీ ఎలా చనిపోయారని తాను అడగడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఎక్కడ పాస్ అయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ఎస్సారార్ కాలేజీలో డిగ్రీ చదివానని, బీఎంఆర్ కాలేజీ తార్నాకలో లా.. ఎంఎ పొలిటికల్ చదివానని చెప్పారు. చదువు రాదు.. భాష రాదు.. ఎదుటివారిని గౌరవించడం రాదని ఎద్దేవా చేశారు. వినోద్ కుమార్ ఎన్‌హెచ్ 165 ఇక్కడి నుండి ఆయన మెడికల్ కాలేజీకి రోడ్డు మార్చుకున్నాడని అన్నారు. దానిని అడగలేక కుమ్మక్కు రాజకీయాలు చేశారని, కనీసం స్పందించలేదని పేర్కొన్నరు. మా పార్లమెంట్ అభ్యర్థి చదువుకున్నోడు. మేమంతా ఐక్యంగా ఉన్నాం.. నువ్వొక్కడివే.. మీ మురళీ ధర్ రావు, రామకృష్ణ రెడ్డి ఎక్కడున్నారు. సుగుణాకర్ రావు, విద్యాసాగర్ రావు ఎక్కడ.. అని ప్రశ్నించారు. విద్వేషాలు మధ్య దేశంలో వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయద్దని హితవు పలికారు. కరీంనగర్, సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు షెడ్యూలు వేసుకొని ప్రతీ మండలాలకు సమావేశాలు ఏర్పాటు చేస్తారని చెప్పారు. కరీంనగర్ సీటు గెలవబోతున్నామని, సీఎం కూడా వస్తున్నారని, జాతీయ నాయకత్వం కూడా వస్తుందని స్పష్టం చేశారు. మీరు ఇంకా టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నారని, తాము 20-20 ఆడుతామని, 2,500 బూత్ లలో అన్ని గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. అనంతరం సిరిసిల్లకు వెళ్లిన పొన్నం అగ్రహారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సైదాపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సైదాపూర్ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో వేంకే పల్లి మాజీ సర్పంచ్ మునుపాల రవి, శివరాం పల్లి మాజీ ఎంపీటీసీ అమృత్ సింగ్, వెంకే పల్లి మాజీ వార్డు మెంబర్లు ఆలీటి శ్రీనివాస్, దుంపేటి ఆంజనేయులు, గడ్డం శేఖర్, జంపాల సదానందం లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ చైర్మన్ కొత్త మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెల్ది రాజు, నాయకులు రాకేష్, తిరుపతి నాయక్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు రైతుల ఓట్లు అడిగే హక్కు లేదు

**బీజేపీ కిసాన్ మోర్చా**

**రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి**



**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ వడ్లకు 500 బోనస్, ఎకరాకు 15 వేలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికా రంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. చొప్పదండి ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగి రెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన గంగాధర మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంటు రైతు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతం త్ర్య భారతంలో రైతుల భూములను పాస్ బుక్కులో నమో దు చేయని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గ్రామ గ్రామాన ముక్కు భూమికి రాసి ముందు ప్రజలకు క్షమా పణలు చెప్పాలన్నారు. అభివృద్ధి పనులను సంజయ్ తెచ్చి ప్రారంభిస్తే వాటిని తాను తెచ్చానని వినోద్ రావు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ లో భూ కబ్జాలకు పాల్పడ్డ రౌడీ షీటర్లని, ధరణి పేరుతో రైతుల నుంచి గుంజీన లంచాలు వాపస్ ఇచ్చి ప్రచారానికి రావాలన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.